క్లుప్తంగా

పెద్దముడియం ఎస్‌ఐగా రామకృష్ణ

పెద్దముడియం : పెద్దముడియం ఎస్‌ఐగా బి.రామక్రిష్ణ శనివారం పోలీస్ స్టేషన్‌లో భాధ్యతలు తీసుకున్నారు. ఆయన మైలవరం ఎస్‌ఐగా పనిచేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్‌ఐ శ్రీనువాసులు దువ్వూరు మండలానికి బదిలీ అయ్యారు.

శనిత్రయోదశి పూజలు


వేంపల్లె : స్థానిక పాపాఘ్ని నది ఒడ్డున ఎద్దుల కొండపై వెలసిన శ్రీవృషభాచలేశ్వరస్వామికి తొలి శనిత్రయోదశి పూజలు నిర్వహించినిట్లు ఆలయ ఈఓ శ్రీధర్, ఆలయ చైర్మన్ వెంకటేష్‌లు తెలిపారు. శనివారం శనిత్రయోదశి సందర్భంగా ఆలయ అర్చకులు హరిప్రవీణ్ ఆధ్వర్యంలో అభిషేకం, కుంకుమార్చనలు తదితర పూజాది కార్యక్రమాలు చేపట్టారు. ఆలయ పాలక మండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

రేపు గురుపౌర్ణమి

పులివెందుల టౌన్ : రేపు సోమవారం గురుపౌర్ణమి మహోత్సవం సందర్భంగా పట్టణంలోని షిర్డిసాయిబాబా ఆలయాలు అందంగా ముస్తాబయ్యాయి. పార్నపల్లెరోడ్డులోని షిర్డిసాయిబాబా ఆలయంలో ప్రత్యేకంగా రూపుదిద్దుకుంది. పట్టణంలోని మిట్టమల్లేశ్వరస్వామి ఆలయ సమీపంలోని షిర్డిసాయిబాబా ఆలయంలో, సాయికృప లేఅవుట్‌లో ఉన్న సాయిబాబా ఆలయంలో, మార్కెట్ సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అలాగే నల్లగొండువారిపల్లెలోని శ్రీషిర్డిసాయిబాబా ఆలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు.

వేముల : మండలంలోని భూమయ్యగారిపల్లెలో ఈనెల 3వ తేదీన మంగళవారం గురుపౌర్ణమి మహోత్సవం సందర్భంగా వేడుకల ఏర్పాట్లను శనివారం జెడ్పీటీసీ కోగటం వెంకటబయపురెడ్డి పర్యవేక్షించారు. అలాగే అదేరోజు రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలను నిర్వహిస్తున్నామని మొదటి బహుమతి రూ.లక్ష, రెండు రూ.80వేలు, మూడు రూ.60వేలు, నాలుగు రూ.50వేలు, ఐదు రూ.40వేలు, ఆరు రూ.30వేలు, ఏడు రూ.20వేలు, ఏనిమిది రూ.10వేల ఉంటుందని అలాగే అన్నదానం ఉంటుందన్నారు.

పశువైద్యశాల తనిఖీ



రికార్డులను తనిఖీ చేస్తున్న ఎస్.ప్రసాద్‌రెడ్డి

ఎర్రగుంట్ల : పట్టణంలోని ప్రభుత్వ పశువైద్యశాలను శనివారం రాష్ట్ర అగ్రికల్చర్ సలహాదారులు సంబటూరు ప్రసాద్‌రెడ్డి తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఆ సమయంలో పశువైద్యశాలలో ఏడీ వెంకటరమణయ్య అందుబాటులో లేకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వెటర్నీ శాఖ జేడీ, డీడీలకు సమాచారం అందించారు. మన సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలో వైఎస్సార్ పశుబీమా పథకం ప్రవేశపెట్టి గతంలో ఎన్నడూ లేనివిధంగా పథకాలు అమలు చేస్తున్నారన్నారు.

ప్రజలకు వైద్యులే ప్రత్యక్ష దేవుళ్లు

పులివెందుల రూరల్ : ప్రజలకు వైద్యులే ప్రత్యక్ష దేవుళ్లు అని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ తెలిపారు. శనివారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో స్నేహిత అమృతహస్తం సేవా సమితి ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి మాట్లాడారు. ఈ వేడుకలకు ఆసుపత్రి మెడికలాఫీసర్ డాక్టర్ డేవిడ్ సెల్వరాజ్, డాక్టర్లు ఉషా పరిమళ రాణి, నవీన్, హిమబిందు, లక్ష్మీప్రియ తదితరులు హాజరయ్యారు. కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షుడు రాజు, ఆసుపత్రి సూపరింటెండెంట్ విజయనిర్మల, ఆసుపత్రి సిబ్బంది, సేవా సమితి సిబ్బంది, కార్యకర్తలు పాల్గొన్నారు.

డయాలసిస్ పేషెంట్‌కు పింఛన్ పంపిణీ

పులివెందుల టౌన్ : వైఎస్సార్ పింఛన్ కానుక కింద పట్టణంలోని భాకరాపురంకు చెందిన అన్నయ్య అనే డయాలసిస్ పేషెంట్‌కు శనివారం మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి సచివాలయ అడ్మిన్ విజయభాస్కర్‌తో కలిసి రూ.10వేల పింఛన్‌ను అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇంకా ఎవరైనా డయాలసిస్ పేషెంట్లు ఉంటే కడపలో ఉన్న డీఎంహెచ్‌ఓను సంప్రదించాలని.. ఆయన ధృవీకరించిన వెంటనే డయాలసిస్ పేషెంట్‌కు ప్రతినెలా రూ.10వేల పింఛన్ వస్తుందన్నారు.

రెవెన్యూ సిబ్బంది అవినీతిపై విచారణ జరపాలి

కడప వైఎస్‌ఆర్ సర్కిల్: మండల రెవెన్యూ సిబ్బంది అవినీతిపై విచారణ జరపాలని ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరి కేసీ బాదుల్లా పేర్కొన్నారు. శనివారం నగరంలోని హోచిమన్ భవన్‌లో ఆయన మాట్లాడారు. నగరంలోని మృత్యుంజయకుంటలో ఇటీవల పునర్నిర్మాణాలు చేపడుతున్న లబ్ధిదారులకు వద్దకు వెళ్లి సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం ముసక ప్రాంతంలో నిర్మాణాలు నిషేదమంటూ నగర పాలక సంస్థ సిటీ ప్లానింగ్ అధికారులకు నిలుపుదల చేసి తర్వాత బేరం కుదుర్చుకొని నిర్మాణాలకు అనుమతులు ఇస్తున్నారని ఆరోపించారు. విధి నిర్వహణలో ఉన్న వీర్వోలు వంక, వాగులు, ప్రభుత్వ భూములు కాపాడటంలో విఫలం చెందారన్నారు.

వినూత్న ఆలోచన.. జగనన్న సురక్ష

ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి



కమలాపురం : నల్లింగాయపల్లెలో లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

కమలాపురం : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మదిలో నుంచి వినూత్నంగా పుట్టిన ఆలోచనే ఈ జగనన్న సురక్ష.. అని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని నల్లింగాయపల్లె, కమలాపురం వార్డు–1 సచివాలయాల్లో జరిగిన జగనన్న సురక్ష క్యాంప్‌లో లబ్ధిదారులకు ఆయన 11 రకాల సర్టిఫికెట్లు ఉచితంగా అందజేసి మాట్లాడారు. గడప గడపకు మన ప్రభుత్వం, జగనన్న సురక్ష.. కార్యక్రమాలు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మదిలో నుంచి పుట్టికొచ్చిన వినూత్న ఆలోచనలేనన్నారు. జగనన్నకు ఎలాంటి అనుభవం లేకపోయిన పేద ప్రజలపై ఉన్న చిత్త శుద్ధితోనే ఇలాంటి కార్యక్రమాలు చేపట్టారన్నారు. దేశంలోనే కాదు కదా... ప్రపంచలంలోనే ఇలాంటి కార్యక్రమాలను ఏ ప్రభుత్వం నిర్వహించడం లేదన్నారు. ప్రస్తుతం చేపడుతున్న జగనన్న సురక్ష క్యాంపుల్లో లబ్ధిదారులకు ఉచితంగా 11 రకాల సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్నామన్నారు. నల్లింగాయపల్లెలో 380, కమలాపురం 1వ వార్డు సచివాలయంలో 229 మందికి సర్టిఫికెట్లు జారీ చేయడం హర్షణీయం అన్నారు. సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గృహ సారధులు బాగా పనిచేశారని వారిని అభినందించారు. ఎన్‌టీఆర్, మహనేత వైఎస్సార్‌లు ఐదున్నరేళ్లు, జగనన్న నాలుగేళ్లు మాత్రమే సీఎంగా పని చేశారని, అయితే వారికి ప్రజలకు మంచి చేయాలనే విధంగా పాలన సాగించారన్నారు. వారు ముగ్గురు ట్రెండ్ సెట్టర్స్‌అని, చంద్రబాబు వెన్నుపోటు పొడిచి అధికారంలోకి వచ్చి పదనాలుగున్నరేళ్ల అధికారంలో ఉన్నప్పటికి ఒక్క మంచి పని చేయలేక పోయాడన్నారు. కార్యక్రమంలో ఏపీఎస్‌సీ బోర్డు మెంబర్ నిమ్మకాయల సుధాకర్‌రెడ్డి, స్టేట్ హార్టికల్చర్ అడ్వైజర్ సంబటూరు ప్రసాద్‌రెడ్డి, ఉత్తమారెడ్డి, రాజుపాళెం సుబ్బారెడ్డి, సుమిత్రా రాజశేఖర్‌రెడ్డి, ఎన్‌సీ పుల్లారెడ్డి, సీఎస్ నారాయణరెడ్డి, మహ్మద్ సాదిక్, మారుజోళ్ల శ్రీనివాసరెడ్డి, చెన్న కేశవరెడ్డి, మల్లికార్జునరెడ్డి, చంద్రోశఖర్‌రెడ్డి, కొండారెడ్డి, హిదాయత్, ఖాజా హుసేన్, మోనార్క్, ఖాజాపీర్, ఆర్‌వీఎస్‌ఆర్, మస్తానయ్య, ఏడీఏ నరసింహారెడ్డి, ఎంపీడీఓ చలపతి, తహసీల్దార్ అలీఖాన్, కమిషనర్ రాజశేఖర్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

పెండ్లిమర్రిలో

పెండ్లిమర్రి : జగనన్న సురక్ష పథకాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. మండలంలోని చీమలపెంట గ్రామంలో శనివారం జగనన్న సురక్ష పథకం లబ్ధిదారులకు ఉచితంగా సర్టిఫికెట్లను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. దేశంలోనే కాదు ప్రపంచంలోనే ప్రజల ఇంటి వద్దకు తీసుకెళ్లి ఇన్ని పథకాలు అందిస్తున్న ఘనత మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్‌రెడ్డి, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు రమణారెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు నాగేంద్రారెడ్డి, తహసీల్దార్ ఉదయ భాస్కర్‌రాజు, ఎంపీడీఓ జగన్‌మోహన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు గౌరిశంకర్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, రామాంజనేయరెడ్డి, గంగాధర్‌రెడ్డి, ఎంపీటీసీ నాగమల్లారెడ్డి, అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చెన్నూరులో..

చెన్నూరు : మండలంలోని బలసింగాయపల్లె గ్రామ సచివాలయంలో శనివారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి పాల్గొని 11 రకాల సర్టిఫికెట్లను ప్రజలకు అందించారు. 123 మంది వివిధ రకాల సర్టిఫికెట్లకు దరఖాస్తుచేసుకోగా ఒక అప్లికేషన్‌రిజెక్ట్ కాగా మిగతా సర్టిఫికెట్లను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర అగ్రికల్చర్ సలహాదారులు సంబటూరు ప్రసాద్‌రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ సీహెచ్ వెంకటసుబ్బయ్య, వైఎస్‌ఆర్‌సీపీ మండల కన్వీనర్ జీఎన్ భాస్కర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్‌వీఎస్‌ఆర్, ఎంపీపీ చీర్ల సురేష్‌యాదవ్, రాష్ట్ర అటవీశాఖ డైరెక్టర్ శ్రీలక్ష్మి, వైఎస్సార్ సీపీ టౌన్ కన్వీనర్ ముదిరెడ్డి సుబ్బారెడ్డి, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ప్రతాపరెడ్డి, ఎంపీటీసీలు, రఘురామిరెడ్డి, నిరంజన్‌రెడ్డి, సర్పంచులు, అధికారులు, వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు, వలంటీర్లు, గ్రామ సచివాలయ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు. అలాగే గ్రామ సచివాలయాల ద్వారా ప్రజలకు మరింత సేవలు అందించాలని జాయింట్ కలెక్టర్ గణేష్‌కుమార్ తెలిపారు. శనివారం మండలంలోని బలసింగాయపల్లె గ్రామ సచివాలయాన్ని ఆయన తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు.

చింతకొమ్మదిన్నెలో..

చింతకొమ్మదిన్నె : మండలంలోని బుసిరెడ్డిపల్లి పంచాయతీలోని సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి, రాష్ట్ర పరిశ్రమల ప్రభుత్వ సలహాదారుడు రాజోలి వీరారెడ్డిలు ప్రారంభించి మాట్లాడారు. బుసిరెడ్డిపల్లి పంచాయతీలో జగనన్న సురక్షలో భాగంగా 230 అభ్యర్ధనలు రాగా అందులో 229 పూర్తి చేశామని కేవలం ఒక్కటి మాత్రమే రిజెక్టు కాగా వారు ప్రభుత్వ ఉద్యోగి అని తేలిందన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడా ప్రభాకర్‌రెడ్డి, కో కన్వీనర్ కళాయాదవ్, మాజీ కన్వీనర్ గుత్తిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మండల ఉపాధ్యక్షుడు గజ్జల సుధాకర్‌రెడ్డి, సర్పంచ్ సుభద్ర, ఉప సర్పంచ్ రమణారెడ్డి, ఎంపీటీసీ వెంకటరెడ్డి, బీసీసెల్ నాయకుడు వేణుగోపాల్, ఎస్సీసెల్ నాయకుడు శ్రీనివాసులు, కోకటం లక్ష్మీనారాయణరెడ్డి, వర్దిరెడ్డి సురేంద్రారెడ్డి, పల్లా పెంచల్‌రెడ్డి, ప్రసాద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పులివెందులలో..

పులివెందుల టౌన్ : మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద రంగాపురం 1వ వార్డు సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని శనివారం మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డిలతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు 11 రకాల సర్టిఫికెట్లను నెల రోజులపాటు ఉచితంగా అందిస్తారన్నారు. అనంతరం ప్రజలకు పత్రాలను వారు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జమ్మలమడుగులో..

జమ్మలమడుగు : పట్టణంలోని ఒకటి, రెండు వార్డుల సచివాలయంలో ఉన్న భాగ్యనగర్ కాలనీలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ వేల్పుల శివమ్మల ఆధ్వర్యంలో నిర్వహించి మాట్లాడారు. నాడు నాయకులు ఇండ్ల వద్దకు వచ్చిన దాఖలాలు ఎక్కడాలేవన్నారు. తాను నియోజకవర్గంలోని 115 పంచాయతీలలో మొత్తం 95 శాతం ఇళ్లకు వెళ్లి ప్రజలతో రెండు సార్లు కలిసి ప్రజల సమస్యలను అడిగితెలుసుకుని వాటిని పరిష్కరించామన్నారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు ముల్లాజానీ, నరసింహులు, పోచిరెడ్డి, కెకె రమణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ జి.వెంకట్రామిరెడ్డి, కోఆప్షన్ సభ్యులు, కత్తి శ్రీనివాసులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లింగాలలో..

లింగాల : మండల పరిధిలోని పెద్దకుడాల గ్రామంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సచివాలయ కన్వీనర్లు ఇంటింటా సర్వే నిర్వహించి ప్రజలకు అవసరమైన 11 రకాల సర్టిఫికెట్లను ఉచితంగా వారి ఇంటి వద్దకే అందిస్తున్నామన్నారు. అనంతరం 299 వినతులను స్వీకరించి వాటిని అక్కడికక్కడే పరిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎం.అమృత, జెడ్పీటీసీ పుష్ప, మండల స్పెషలాఫీసర్ మల్లికార్జున, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపీడీఓ సురేంద్రనాథ్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పి.వి.సుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు బాబురెడ్డి, పెద్దకుడాల, అక్కులగారిపల్లె, చిన్నకుడాల, రామట్లపల్లె సర్పంచ్‌లు శ్రీదేవి, భాస్కర్‌రెడ్డి, నాగేంద్రారెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

తొండూరులో..

తొండూరు : మండలంలోని అగడూరు గ్రామ సచివాలయం వద్ద సర్పంచ్ రామలక్షుమ్మ, ఎంపీటీసీ శివశంకర్‌రెడ్డిల అధ్యక్షతన నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేశులు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు చంద్రోశఖరరెడ్డి, మహేష్‌రెడ్డి, రజినికాంత్‌రెడ్డి, తహసీల్దార్ బాలనరసింహులు, ఎంపీడీఓ సురేంద్రప్రసాద్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎర్రగుంట్లలో..

ఎర్రగుంట్ల : స్థానిక రాణీవనంలోని 1వ వార్డు సచివాలయంలో శనివారం నిర్వహించిన జగనన్న సురక్ష పథకం కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు పత్రాలు అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి.జగన్నాథ్, 20వ వార్డు కౌన్సిలర్ మహమ్మద్ ఆలీ, వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రశాంత్, మున్సిపల్ మేనేజర్ పుల్లయ్య, మెప్మా సీఓ వసంత్, డీపీఓ వినోద్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వేంపల్లెలో..

వేంపల్లె : మండలంలోని ఇడుపులపాయ గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని శనివారం జెడ్పీటీసీ ఎం.రవికుమార్‌రెడ్డి, మండల కన్వీనర్ చంద్రఓబుళరెడ్డి, ఎంపీపీ లక్ష్మీగాయత్రి, సర్పంచ్ శ్రీనివాసులు నిర్వహించి మాట్లాడారు. సచివాలయాల వారీగా ప్రత్యేక క్యాంపులు నిర్వహించి సమస్యలు పరిష్కారంతోపాటు లబ్ధిదారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఏడు రోజుల ముందే దరఖాసుతలను స్వీకరించడంతోపాటు టోకెన్లను కూడా జారీ చేస్తారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మల్లికార్జునరెడ్డి, సచివాలయ ఉద్యోగులు, కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

వల్లూరులో..

వల్లూరు : మండలంలోని దిగువపల్లె గ్రామ సచివాలయం ఆవరణలో శనివారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో 201 మందికి 11 రకాల సర్టిఫికెట్లను వైఎస్‌ఆర్‌సీపీ మండల కన్వీనర్ అబ్బిరెడ్డి వీరారెడ్డి ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్పెషలాఫీసర్ చంద్రమోహన్, మండల స్పెషలాఫీసర్ రవీంద్రనాథ్‌రెడ్డి, ఎంపీడీఓ జుబేద, తహసీల్దార్ శంకర్‌రావు, సర్పంచ్ కుళాయప్ప, మాజీ సర్పంచ్ హరికేశవరెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జి ఇందిరెడ్డి శంకర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

సింహాద్రిపురంలో

సింహాద్రిపురం : జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలు ఉచితంగా ప్రభుత్వ సేవలు పొందవచ్చునని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మల్లికార్జున పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని అంకాలమ్మగూడూరు గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మల్లికార్జున, పులివెందుల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ కృష్ణమూర్తి, మండల ఉపాధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు తమ గ్రామ సచివాలయాలలో 11రకాల సేవలు ఉచితంగా పొందవచ్చునని పేర్కొన్నారు. ఎలాంటి సేవా రుసుం చెల్లించే అవసరం లేకుండా సేవలు పొందవచ్చున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు రామ్మోహన్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, భాస్కర్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, మహేశ్వరరెడ్డి, బాబురెడ్డి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వేములలో..

వేముల : మండలంలోని చాగలేరు గ్రామ సచివాలయంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి నాగేళ్ల సాంబశివారెడ్డి, జెడ్పీటీసీ కోగటం వెంకట బయపురెడ్డి, ఎంపీపీ చల్లా గంగాదేవిలు నిర్వహించి మాట్లాడారు. అనంతరం వారు జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా లబ్ధిదారులకు పలు సర్టిఫికెట్లను అందించారు. కార్యక్రమంలో జగనన్న సురక్ష ప్రత్యేక అధికారి రమేష్‌రెడ్డి, మండల స్పెషలాఫీసర్ అర్జునరావు, ఎంపీడీఓ విజయరాఘవరెడ్డి, తహసీల్దార్ వెంకటసుబ్బయ్య, ఎంపీటీసీ లక్ష్మీదేవి, సర్పంచ్‌లు అర్జున్, చెన్నారెడ్డి, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

పెద్దముడియంలో..

పెద్దముడియం : మండలంలోని భీమగుండం గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని శనివారం మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు నిర్వహించి లబ్ధిదారులకు పత్రాలను అందేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటరమణయ్య, తహసీల్దార్ జ్యోతి రత్నకుమారి, మండల కన్వీనర్ చవ్వా కృష్ణారెడ్డి, గ్రామ సర్పంచ్ నాగేశ్వరమ్మ, మండల సచివాలయ కన్వీనర్ గ్యాస్ శివారెడ్డి, ఎంపీటీసీ ధనిరెడ్డి సుజాతలు పాల్గొన్నారు.

వీరపునాయునిపల్లెలో..

వీరపునాయునిపల్లె : మండలంలోని పాయసంపల్లె సచివాలయంలో సర్పంచు సరోజినీదేవి అధ్యక్షతన జరిగిన జగనన్న సురక్ష పథకం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే పి .రవీంద్రనాథ్‌రెడ్డి హాజరై మాట్లాడారు. అనంతరం 197 మందికి ధృవీకరణ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి, రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ వీర ప్రతాప్‌రెడ్డి, ఎంపీటీసీ రామాంజనేయరెడ్డి, మండల అభివృద్ధి అధికారి చంద్రశేఖర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి విజయకుమార్ నాయక్, స్థానిక నాయకులు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

కొండాపురంలో..

కొండాపురం : స్థానిక సచివాలయం 1లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని తహసీల్దార్ శోభనబాబు నిర్వహించారు. 141 మంది అర్జీదారులకు గాను 115 అర్జీ దారులకు సర్టిఫికేట్లను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సుబ్రమణ్యం, ఏఓ శ్రీనివాసులురెడ్డి, ఇన్‌చార్జి ఈఓఆర్డీ ఎస్.వి.సుబ్రమణ్యం, సిబ్బంది పాల్గొన్నారు.



పులివెందులలో ప్రజలకు సర్టిఫికెట్లను అందిస్తున్న మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి



వేములలో లబ్ధిదారులకు సర్టిఫికెట్లను అందిస్తున్న మండల ఇన్‌ఛార్జి, తదితరులు



వేంపల్లె : సర్టిఫికెట్‌ను అందిస్తున్న జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, తదితరులు



ఎర్రగుంట్లలో లబ్ధిదారులకు పత్రాలు అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి



తొండూరు : జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేశులు

20 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక



టీడీపీ కుటుంబాలను వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

కొండాపురం : మండల పరిధిలోని వెంకటాపురంలో మధుసుదన్‌రెడ్డి, నిర్మాళానందరెడ్డి, జయరాంరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి 20 కుటుంబాలను శనివారం ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డి పార్టీ కండువా కప్పి అహ్వానించారు. ఏసీ చలపతినాయుడు, బి.అమరనాథరెడ్డి, జి.రాజా, మంగళ బాలన్నలతో పాటు 20 కుటుంబాలు పార్టీలో చేరారు. గ్రామంలో సిమెంట్ రోడ్లు లేకపోవడంతో సచివాలయం నిధులతో సిమెంట్ రోడ్లు మంజూరు చేసి నిర్మాణపనులకు భూమిపూజ చేశారన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు ఇవ్వడం ఏ ప్రభుత్వంలో చూడలేదని అందుకే వైఎస్సార్‌సీపీ పార్టీలో చేరామన్నారు. కార్యక్రమంలో చదల్ల నవీన్‌కుమార్‌రెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, మాదవరెడ్డి, సత్యానారాయణరెడ్డి, శ్రీకాంత్‌యాదవ్, ఆర్.హరినారాయణరెడ్డి, పెద్దిరెడ్డి, శేఖర్, శ్రీనాథ్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, అల్లం సత్యం కొండాపురం సాయి, రామంజనేయులురెడ్డి, బాలనాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వెంకటప్ప జయంతి వేడుకలు



కేక్‌ను కట్ చేస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి

పులివెందుల రూరల్ : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి గురువు వెంకటప్ప జయంతి వేడుకలను శనివారం పట్టణంలోని స్థానిక కడప రోడ్డులోని జీపుల స్టాండు వద్ద ఘనంగా నిర్వహించారు. వెంకటప్ప విగ్రహానికి మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాలు గగాధరరెడ్డి, వడ్డెర కార్పొరేషన్ రాష్ట్ర చైర్ పర్సన్ రేవతి తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వెంకటప్ప మనవడు లింగమూర్తి ఏర్పాటు చేసిన కేక్‌ను వారు కట్ చేసి పంపిణీ చేశారు. ఆయన ఆశయాలు నెరవేర్చే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పయనిస్తున్నారన్నారు. అనంతరం దివ్యాంగులకు, అనాథలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేసి భోజనం పెట్టారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పార్నపల్లె కిశోర్, కో ఆప్షన్ మెంబర్ చంద్రమౌళి, వైఎస్సార్‌సీపీ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

'ఆర్తి' సంధ్యమ్మకు 'నాటా' సత్కారం

కడప కల్చరల్ : కడప నగరంలో ఆర్తీ హోం సంధ్యమ్మను నార్త్ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (నాటా) సత్కరించి అవార్డును అందజేశారు. ఆర్తీ ఫౌండేషన్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు పుచ్చలపల్లి సంధ్యమ్మను నాటా సమావేశాల వేదికపై శనివారం నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. బాలికా సంరక్షణకు సంబంధించిన వివిధ పథకాలు కార్యక్రమాల ద్వారా మహిళాభ్యుదయానికి, స్త్రీ సమానత్వానికి, బాలికా వికాసానికి ఆమె చేస్తున్న అనితర సాధ్యమైన కృషిని వారు వేదికపై ప్రత్యేకంగా ప్రశంసించారు. కోవిడ్ కారణంగా అనాథలైన 732 మంది చిన్నారుల సంరక్షణ బాధ్యతను, 1500 మంది విద్యార్థుల చదువుకు ఆర్థికసాయాన్ని అందిస్తున్నందుకు సంధ్యమ్మను ఘనంగా సత్కరించారు.

మైలవరం ఎస్‌ఐగా వెంకటకృష్ణయ్య

జమ్మలమడుగు రూరల్ (మైలవరం) : మైలవరం ఎస్‌ఐగా బి.వెంకటకృష్ణయ్య శనివారం బాధ్యతలు చేపట్టారు. ఎర్రగుంట్ల ఎస్‌ఐగా విధులు నిర్వహిస్తు బదిలీపై మైలవరానికి వచ్చారు.

ఎమ్మార్పీఎస్ మండలాల నూతన కమిటీ ఎన్నిక

జమ్మలమడుగు : జూలై 7వ తేదీన ఎమ్మార్పీఎస్ అవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని నియోజకవర్గంలోని వివిధ మండలాల నూతన కమిటీని ఎమ్మార్పీఎస్ నాయకులు శివయ్య, వెంకటేష్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు. జమ్మలమడుగు ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా పెద్దదండ్లూరు రాజు, మైలవరం అధ్యక్షుడిగా బొంతల నాగన్న, పెద్దముడియం అధ్యక్షుడిగా సహదేవుడు, కొండాపురం అధ్యక్షుడిగా రామకృష్ణలను ఏకగ్రీవంగాఎన్నుకున్నట్లు ప్రకటించారు. అనంతరం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి మాట్లాడుతూ ఈనెల 7న జరుగబోయే ఎమ్మార్పీఎస్ అవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.

మత్తు పదార్థాలను వాడవద్దు

చింతకొమ్మదిన్నె : ప్రజలు, విద్యార్థులు మత్తు పదార్థాల జోలికి వెళ్లరాదని అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.సుధాకర్‌రెడ్డి తెలిపారు. శనివారం అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన సదస్సును నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల ఎన్‌ఎస్ఎస్ కో–ఆర్డినేటర్ శంకర్‌రెడ్డి, పర్వీన్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాషామొహిద్దీన్ సేవలు ఎనలేనివి

కడప స్పోర్ట్స్: క్రీడారంగంలో 34 ఏళ్ల పాటు కోచ్‌గా, డీఎస్‌డీఓగా, చీఫ్ కోచ్‌గా, వైఎస్‌ఆర్ క్రీడాపాఠశాల ప్రత్యేకాధికారిగా ఎస్. బాషామొహిద్దీన్ విశేష సేవలందించారని పలువురు క్రీడాప్రముఖులు కొనియాడారు. క్రీడాపాఠశాల ప్రత్యేకాధికారిగా ఈనెల జూన్ 30వ తేదీన ఉద్యోగవిరమణ చేసిన బాషామొహిద్దీన్ క్రీడాపాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్టెప్ సీఈఓ సి. సాయిగ్రేస్, నూతన ప్రత్యేకాధికారి కె. జగన్నాథరెడ్డిలు మాట్లాడుతూ క్రీడాపాఠశాలకు ప్రత్యేకాధికారిగా సుదీర్ఘకాలం సేవలందించి, ఎందరో క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయస్థాయిలో రాణించేలా కృషిచేశారన్నారు.

సీఎం పర్యటన ప్రాంతాల పరిశీలన



నగరవనంలో అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి

పులివెందుల రూరల్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జులై మొదటి వారంలో పులివెందులలో పర్యటించనున్న నేపథ్యంలో పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్‌లు శనివారం పట్టణంలోని కొత్త మున్సిపల్ కౌన్సిల్ సమావేశ భవనం, నగరవనం (రాణితోపు), గరండాల్ సుందరీకరణ పనులు, స్కిల్ డెవెలప్‌మెంట్ సెంటర్, న్యూటిక్ బయోసైన్స్, సెంట్రల్ ల్యాబ్, స్పోర్ట్స్ అకాడమి, శిల్పారాంలో అభివృద్ధి పనులను పరిశీలించారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

నిరుపేద విద్యార్థి ఉన్నత చదువులు చదవాలి

లింగాల : కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు వెలుగొందుతున్నాయని.. నాడు–నేడు పథక ఫేజ్–1, 2లో అన్ని ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందాయని పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. శనివారం పెద్దకుడాల జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పెద్దమల్లు నారాయణరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా వైఎస్సార్‌సీపీ ఐటీ సలహాదారు పెద్దమల్లు చంద్రహాసరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పెద్దమల్లు వెంకటసుబ్బారెడ్డిలు నిర్వహించిన పదవ తరగతిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పదవ తరగతిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రథమ బహుమతి ల్యాబ్‌ట్యాబ్, రెండవ బహుమతి ట్యాబ్, మూడవ బహుమతి సెల్‌ఫోన్లను అందించడం హర్షించదగ్గ విషయమన్నారు. పాఠశాలకు 10 కంప్యూటర్లను అందించడం శుభదాయకమన్నారు. పి.చంద్రహాసరెడ్డి, పి.వి.సుబ్బారెడ్డిలు మాట్లాడుతూ ట్రస్ట్ ద్వారా పాఠశాలను రాష్ట్రంలోనే మోడల్ పాఠశాలగా తీర్చిదిద్దుతామన్నారు. మండల వ్యాప్తంగా ట్రస్ట్‌ను విస్తరించి ప్రతి ఏటా పాఠశాలల్లో ప్రోత్సాహక బహుమతులను అందిస్తామన్నారు. అలాగే వికలాంగ సేవకుడు జనార్ధన్‌రెడ్డి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన విద్యార్థులకు రూ.5వేలు, రూ.3వేలు, రూ.2వేల నగదు బహుమతులను అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎం.అమృత, జెడ్పీటీసీ పుష్ప, మండల స్పెషలాఫీసర్ మల్లికార్జున, ఎంపీడీఓ సురేంద్రనాథ్, తహసీల్దార్ లక్ష్మీనారాయణ సర్పంచ్ శ్రీదేవి, శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు హెచ్‌ఎం రామకృష్ణయ్య, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రముఖ వైద్య నిపుణుల రాక

పులివెందుల : పట్టణంలోని స్థానిక భాకరాపురంలో ఉన్న దినేష్ మెడికల్ సెంటర్(గంగిరెడ్డి ఆసుపత్రి)లో ఆదివారం ప్రముఖ వైద్య నిపుణులు రానున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ క్రాంతికుమార్ మెదడు, వెన్నముక, నరాలు, తిమ్మిర్లు, వంటి ఒళ్లు నొప్పులకు వైద్య చికిత్సలు అందిస్తారన్నారు. చర్మవ్యాధుల ప్రముఖ వైద్య నిపుణురాలు డాక్టర్ ఎస్.సౌజన్య సోరియాసిస్, తామర, గజ్జి, ఫంగస్ ఇన్‌ఫెక్షన్, మొటిమలు, బెదులు, దద్దుర్లు, చుండ్రు త దితర చర్మ వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. కర్నూలు విశ్వభారతి ఆసుపత్రి నుంచి ప్రముఖ గుండె జబ్బుల వైద్య నిపుణులు డాక్టర్ హితేష్‌రెడ్డి గుండె సంబంధిత జబ్బులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ప్రముఖ మానసిక వైద్య నిపుణురాలు డాక్టర్ హరిత సరిగా నిద్ర లేకపోవడం, ముందులాగా పని చేయలేకపోవడం, తలనొప్పి, ఆందోళనగా ఉండటం, టెన్షన్, దడ, చెమటలు పట్టడం, భయంగా ఉండటం, ఆలోచనలు అదుపులో లేకపోవడం తదితర జబ్బులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ప్రముఖ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ వైద్యులు డాక్టర్ డి.వి.నారాయణరెడ్డి ఆసుపత్రిలో 24 గంటలు అందుబాటులో ఉండి ఎండోస్కోపీ, కోలోనోస్కోపీ, అన్ని జీర్ణకోశ, లివర్, ఫ్యాంక్రియాస్ క్యాన్సర్‌లకు ఆపరేషన్లు చేస్తారన్నారు. ఈ అవకాశాన్ని పులివెందుల ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు 99631 70177, 08568286189 సంప్రదించాలన్నారు.